# ?? ????????, ?? ??????????, ?? ?????????? ?????? ???...

**Tagged as :** ?????? ???????????

**Date :** August 13, 2014



????????

**????????? ?????????**

**???? ?????????!**

**???????????**

**??????????**

**???????? ????? ???????**

**??????????**

**?????? ????????????**

**?????? ???????**

**??-?????????**

**????????? ?????? ??????????.**

**?? ????**

**?? ?????**

**?? ??????????????**

**? ??????????...**

- ?????? ????? ??????

-

~~~

## ????????? ???? ???????? ????? ?????:

Devipriya_slideshow_final

*?? ??????????????????*

*?? ???????? ??????*

*?? ???????? ??????*

*?? ?????????? ??????*

*?? ?????????? ??????*

*????????????? ????*

**-?????????**

(?????? ? ?????? ?? ????????????? ????????? ??????,  ?????? ????? ??????
?????? ????????)
~~~

# దేవి!ప్రియతరంగాలు !!

పున్నా కృష్ణమూర్తి

మిర్యాలగూడ పాతబస్టాండులో పేపర్ లచ్చయ్యషాపు. కలసివచ్చిన కొందరు యువకులు, విడి-విడిగా మరికొందరు అక్కడ గుమిగూడేవారు, "ప్రజాతంత్ర" బన్‌పార్శిల్ కోసం ఎదురుచూస్తూ! 1974-75 ప్రాంతంలో మిర్యాలగూడ యువతరాన్ని దేవిప్రియ సంపాదకత్వంలో వెలువడే ప్రజాతంత్ర ఏకం చేసింది. ప్రతి అక్షరమూ, బొమ్మాపలవరింపజేసింది.

దేవిప్రియగారి తొలినాటి అభిమానుల్లో టి.కె.శేషు, పి.సుబ్బారావు, దేవులపల్లి కృష్ణమూర్తి, చెన్నూరి నాగరాజు, కె.జె.రూతిస్, పి. సుదర్శన్‌లాంటి సీనియర్లేకాకుండా నాలాంటి ఆటో ఎలక్ట్రిషియన్, ఎన్. శ్రీరాములువంటి రైస్‌మిల్లు ఉద్యోగి ఉండేవారు. చదువుతూ సిమెంట్ గూనల వ్యాపారం చేసే అజాజ్, రామలింగయ్య, శశిధర్, శర్మ, నర్సింగ్, ధనూ, విజయేందర్‌రెడ్డి, వంటి విద్యార్థులూ ! సమాజంలోని వివిధ వర్గాలకు చెందిన పురోగామిశీలురను ఏకం చేస్తున్న వాతావరణం అది. ఆ వాతావరణంలో విద్యుత్ ప్రసరణ దేవిప్రియ ప్రజాతంత్ర! ఆ పత్రిక అనేక తొనల సుఫల!

టవరింగ్ ఇన్ ఫెర్నో గురించి రాసినా, షోలే గురంచయినా, మాస్ ప్రేక్షకుడిని క్లాస్ ప్రేక్షకునిగా ఆర్ట్‌లవర్‌గా మార్చేవిధంగా రివ్యూలు వచ్చేవి. 'చెప్పుకోదగ్గమనిషి' శీర్షిక ద్వారా -జయప్రకాష్‌నారాయణ్, నీరజ్.సి.చౌదరి, శివాజిగణేశన్, ఖాజా అబ్బాస్ తదితరులు గురించి బిన్నంగా తెలుసుకొన్నాం.

కమలాదాస్ 'నాకథ' సన్సేషన్ ! ప్రజాతంత్ర మిర్యాలగూడ సాహితీ మిత్రుల్లో స్పందన వచ్చింది. స్పందన సాహితీ ద్వారా చెన్నూరి నాగరాజా స్పందన మాసపత్రికకు సారథ్యం వహించారు. వివిధ ఆలోచనా విధానాలుగల పెద్దలు స్పందన పత్రిక ఆవిష్కరణకు విచ్చేశారు. ప్రజాతంత్ర ద్వారా రంగనాయకమ్మ "రామాయణ విషవృక్షం' అభిమానులైన యువకుల తీరుకు కోపించిన లత 'రామాయణవిషవృక్ష ఖండన' రాస్తానని మిర్యాలగుడలోనే శపథం చేసారు. 'తిరిగివచ్చిన కార్టున్' శీర్షికన రాగతిపండరి స్పందన ద్వారా పాఠకులకు పరిచయం అయ్యారు.

పేరున్న రచయితలు అనే ప్రయోగాన్ని త్రోసి రాజని, 'విషయమున్న రచనలు' అనేప్రాతిపదికన రచయితలను ప్రోత్సహించారు. దేవిప్రియ అందులో బాగంగానే శేషురాసిన ధలా, కదలిక అనే కథలు అచ్చేసి మాకు తెలిసిన శేషును సాహితీ ప్రపంచానికి పరిచయం చేశారు.

సమాజానంద స్వామిగా, తర్వాతి కాలంలో రన్నింగ్ కామెంటేటర్‌గా

దేవి వ్యక్తీకరణలు నిత్యనూతనాలు

సామాన్యుడి స్థితిగతులను వర్ణిస్తూ - 'వెన్న చేతికందని వెన్నెల' అన్నారు. దశాబ్దాలుగా రాస్తున్న దేవీ - 30 చేతికీ వెన్న అంటలేదు !

పాఠకులకు వెన్నెల తప్ప ! దేవీ నీప్రియ తరంగాలు ఎన్నో మేమూ వారిమే !జయహో